
Dr.G.Rajesh
CMD INB MEDIA GROUP

TRUTH | TRUST | IMPACT

# INB TIMES

VOICE OF THE PEOPLE

INB TELUGU NEWS

ప్రచురణ: , తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 112 ఎడిటర్ : జి.రాజేష్ ఆదివారం 19 జులై 2026 పేజీలు : 6 వెల రూ. 4.00


## పార్లమెంట్ చర్చల్లో 'నేషన్ ఫస్ట్' భావన వినిపించాలి



- రాష్ట్ర ప్రయోజనాల సాధనకు ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవాలి
- జనసేన ఎంపీలకు పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం

2 లో

### ఆగస్టు 1న ప్రధాని చేతుల మీదుగా

# భోగాపురం ఎయిర్ పోర్ట్ ప్రారంభం



- చరిత్రలో నిలిచేలా ప్రారంభోత్సవం జరగాలి
- భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్రకు మణిహారం
- కొత్త ఎయిర్ పోర్టు కొత్త అవకాశాలు తీసుకొస్తుంది
- భోగాపురం విమానశ్రయంపై సమీక్షలో సీఎం చంద్రబాబు

అమరావతి, **ఐఎన్‌బిటైమ్స్**


భోగాపురం ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్ట్ ఉత్తరాంధ్రకు మణిహారంగా మారుతుందని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. కొత్త ఎయిర్ పోర్టు ఆ ప్రాంత స్థితిగతులను మార్చేస్తుందని సీఎం వ్యాఖ్యానించారు. భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టును ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఆగస్టు 1వ తేదీన ప్రారంభించనున్నారు. ఈ మేరకు ప్రధాని షెడ్యూల్ ఖరారు అయ్యింది. 2014లో నాటి తెలుగుదేశం ప్రభుత్వంలో మొదలైన భోగాపురం ఎయిర్ పోర్టు పనులను కూటమి ప్రభుత్వం

మిగతా 2లో



## అథ్లెట్ ప్రవల్లికకు సీఎం రేవంత్ అభినందనలు

2 లో




2లో

## జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రకటన

- ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా కమిటీ కుర్రోళ్లు ఎంపి
- ఎంత గొప్పగా ఆడావు అన్నది ముఖ్యం కాదు.. ఎప్పుడు ఆపావన్నదే ముఖ్యం,
- విజువల్ వండర్ 'కల్కి 2898 ఏడీ'కి రెండు కేటగిరీల్లో అవార్డులు

## గుంటూరు ఘటనపై చంద్రబాబు ఆగ్రహం

- కఠిన చర్యలు తీసుకోవాలంటూ ఆదేశం
- పార్టీ వారైనా క్షమించేది లేదని వెల్లడి
- ఘటనపై కఠిన చర్యలు తప్పవన్న లోకేశ్



2లో




### గాంధీ జయంతి నాటికి

# చెత్తకు మోక్షం

మిగతా 2లో

- కాలుష్య రహిత రాష్ట్రంగా ఏపీ
- మీ ఊరిని పరిశుభ్రంగా ఉంచే బాధ్యత మీదే
- ప్రజా ప్రభుత్వానికి పేదల పక్షాన ఆలోచించే మనసు ఉంది
- 2024లో రాజకీయ చెత్తను ప్రజలే శుభ్రం చేశారు
- బూతులు తిట్టిన వారి నోళ్లను ఓట్లతో కడిగారు
- భావ ప్రకటనా స్వేచ్ఛ పేరుతో అసభ్య పోస్టులు సహించేది లేదు

అమరావతి,**ఐఎన్‌బిటైమ్స్**

స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రతో పరిశుభ్రమైన, సంపన్నమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయుడు అన్నారు. ఇంటి నుంచే చెత్త రాకుండా నెట్ జీరో విధానాన్ని అలవాటు చేసుకోవాలని సీఎం పిలుపునిచ్చారు. కార్బన్ న్యూట్రల్ జీవన విధానం అవలంబించాలని, ఇంటిపై పడే వర్షపు నీటిని భూగర్భజలాలుగా మార్చుకునే చర్యలు తీసుకోవాలని సూచించారు. కృష్ణాజిల్లా గుడివాడలో నిర్వహించిన 18వ స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. రాష్ట్రంలోని 120 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో రూ.15,274 కోట్ల విలువైన ప్రజారోగ్య, మున్సిపల్ ఇంజినీరింగ్ పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. ప్రజా వేదిక సమీపంలో ఆన్‌లైన్ వర్క్స్ మానిటరింగ్ సిస్టమ్‌ను పరిశీలించారు. మెప్మా మహిళా సంఘాలు తయారు చేసి ప్రదర్శించిన ఉత్పత్తులను తిలకించారు.

- గుడివాడ స్వచ్ఛాంధ్ర-- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- చెత్తనుంచి సంపద సృష్టించడమే మా లక్ష్యం
- తడి, పొడి చెత్తను ఇంట్లోనే వేరు చేయాలి
- ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రాల కోసం రూ.528 కోట్లు ఖర్చు
- రౌడీయిజం చేసేవారిని ఉపేక్షించబోమని హెచ్చరిక
- గుడివాడ స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో చంద్రబాబు




### పర్యాటక రంగంలో పెట్టుబడులకు

## ఏపీ అత్యంత సురక్షితం

- పర్యాటక మంత్రి కందుల దుర్గేష్
- "ఆల్ ఇండియా చాప్టర్ ఛైర్మన్ల సమావేశం 2026"కు ముఖ్య అతిథిగా మంత్రి
- సింగిల్ విండో విధానం ద్వారా శరవేగంగా పర్యాటక అనుమతులు

## గుంటూరులో అమానవీయ ఘటన



- మహిళను వివస్త్రను చేసి కొట్టిన టిడిపి నేత
- నీళ్ల పంచాయితీతో దాడికి తెగించిన దుర్మార్గులు
- టిడిపి నేతను సస్పెండ్ చేసినట్లు ప్రకటించిన ఎమ్మెల్యే
- 9మందిపై కేసు న మోదు చేసిన స్థానిక పోలీసులు

2లో

# గాంధీ జయంతి నాటికి చెత్తకు మోక్షం

నెల్లూరు, కొండపల్లి, బేతంచర్ల, కమలాపురం, బద్వేల్, ఏలేశ్వరం, నర్సీపట్నం, పెద్దాపురంలో ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్లను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఉయ్యూరు, కుప్పం, నిడుదవోలు, బాపిరాజు, మదనపల్లి, విజయనగరం, మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్, గ్రేటర్ విశాఖ, నెల్లూరు కార్పొరేషన్లకు ఆపరేషన్ క్లీన్ స్వీప్ అవార్డులు అందించిన సీఎం ఆపరేషన్ క్లీన్ స్వీప్‌పై కాఫీ టేబుల్ బుక్‌ను ఆవిష్కరించారు.



**స్వచ్ఛ రాజకీయ లక్ష్యంతో ఎన్టీఆర్ పార్టీ స్థాపన..**

రాష్ట్రంలో ప్రతి మూడో శనివారం స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటున్నానని, ఈసారి 18వ కార్యక్రమాన్ని గుడివాడలో నిర్వహిస్తున్నామని తెలిపారు. గుడివాడ దివంగత ఎన్టీఆర్ తొలిసారి ప్రజాక్షేత్రంలో నిలబడిన ప్రాంతమని గుర్తు చేశారు. స్వచ్ఛమైన రాజకీయాలు, స్వచ్ఛమైన ప్రజాప్రతినిధులు, స్వాభిమానం అనే లక్ష్యాలతో ఎన్టీఆర్ పార్టీని స్థాపించారని చెప్పారు. గతంలో స్వార్థ రాజకీయాలే ఉన్న పరిస్థితిని మార్చి అభివృద్ధి, సంక్షేమానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి, ఉపాధి, ఉద్యోగాల కల్పన, సంపద సృష్టే లక్ష్యంగా పాలన అందిస్తోందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా శాంతిభద్రతలు, సంక్షేమం, ఆదాయ వృద్ధికి కట్టుబడి ఉన్నామని చెప్పారు.

**పరిశుభ్రమంటే ప్రజారోగ్యం మెరుగుపడటం..**

'పరిశుభ్రత అంటే కేవలం రోడ్లు ఊడ్చడం మాత్రమే కాదని, పర్యావరణం, ప్రజారోగ్యం మెరుగు పడటమే అసలు లక్ష్యం. గత పాలనలో చెత్తతో నిండిపోయిన ప్రాంతాలను ఇప్పుడు పరిశుభ్రంగా తీర్చిదిద్దుతున్నాం. ప్రతి ఒక్కరూ తమ జన్మస్థలాన్ని చెత్త రహితంగా ఉంచే బాధ్యత తీసుకోవాలని పిలుపునిస్తున్నా. ప్రభుత్వానికి ప్రజలు సహకరిస్తేనే స్వచ్ఛత లక్ష్యం సాధ్యం. పచ్చదనం, పరిశుభ్రతతోనే స్వర్ణాంధ్ర నిర్మాణం పూర్తి అవుతంది. తెలుగు జాతి భవిష్యత్తును రక్షించే బాధ్యత తాను తీసుకున్నానని, పూర్తి పారదర్శకంగా సుపరిపాలన అందిస్తున్నాం. ఎట్టి పరిస్థితుల్లోనూ అవినీతిని సహించబోం. ప్రజా రాజధాని అమరావతిని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి. గతంలో జన్మభూమి కార్యక్రమానికి ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారు




స్పందించిన స్ఫూర్తి కొనసాగాలని ఆకాంక్షిస్తున్నా. సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, ఓవర్‌హెడ్ ట్యాంకులు, చెరువుల పునరుద్ధరణ, డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధి ద్వారా సురక్షితమైన తాగునీరు, మెరుగైన పారిశుధ్య వ్యవస్థను తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం అన్నారు.

# పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఏపీ అత్యంత సురక్షితం

అమరావతి, జులై 18 భారతదేశ దేశీయ పర్యాటక రంగ అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అత్యంత కీలకమైన భూమిక పోషిస్తోందని, పర్యాటక రంగాన్ని ఒక వ్యూహాత్మక ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. శనివారం న్యూఢిల్లీలోని చాణక్యపురి 'హోటల్ జింజర్' వేదికగా అసోసియేషన్ ఆఫ్ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్స్ ఆఫ్ ఇండియా నిర్వహించిన "ఆల్ ఇండియా చాప్టర్ ఛైర్మన్ల సమావేశం 2026"కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. "స్వదేశీ పర్యటన్ ? సశక్త్ భారత్" అనే ప్రధాన ఇతివృత్తంతో.. ఆంధ్రప్రదేశ్ మరియు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలపై ప్రత్యేక ఫోకస్‌తో జరిగిన సదస్సు లో మంత్రి దుర్గేష్ కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, పర్యాటకరంగ సేవల్లో 30 ఏళ్లు పూర్తి చేసుకున్న ఎడిటిఓఐ సంస్థకు అభినందనలు తెలిపారు. దేశవ్యాప్తంగా 2,400 మందికి పైగా సభ్యులతో విస్తరించిన ఈ జాతీయ నెట్‌వర్క్, భారతీయ పర్యాటక రంగాన్ని ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దూరదృష్టితో కూడిన నాయకత్వంలో, రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించామని, పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. విశాఖపట్నం, అరకు లోయ, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం,



గండికోట, తిరుపతిలను ఏడు ప్రధాన పర్యాటక హబ్‌లుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఆధ్యాత్మికం, తీరప్రాంతం (కోస్టల్), పర్యావరణం (ఎకో), బౌద్ధ వారసత్వం, గ్రామీణ సంస్కృతి కలగలిసిన అరుదైన పర్యాటక అనుభూతి ఆంధ్రప్రదేశ్ సొంతమని పేర్కొన్నారు. తిరుపతి, శ్రీశైలం వంటి దివ్యక్షేత్రాల నుండి అరకు లోయ అందాలు, గండికోట గ్రాండ్ కాన్యన్, బెలుం గుహల వరకు ఎన్నో అద్భుతాలు రాష్ట్రంలో ఉన్నాయన్నారు.

పర్యాటక రంగం కేవలం పెద్ద నగరాలకే పరిమితం కాకుండా గ్రామాలు, తీరప్రాంతాలు, గిరిజన ప్రాంతాల వరకు విస్తరించి మహిళలకు, యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని, స్థానిక వంటకాలు మరియు చేతివృత్తులకు ప్రాచుర్యం తెస్తుందని మంత్రి దుర్గేష్ నొక్కి చెప్పారు.

## ఆగస్టు 1న ప్రధాని చేతుల మీదుగా భోగాపురం ఎయిర్ పోర్ట్ ప్రారంభం

వేగవంతం చేసి...రెండేళ్ల కాలంలో పూర్తి చేసింది. సర్వాంగ సుందరంగా తయారైన భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహిచాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగా ఎయిర్ పోర్టు ప్రారంభ కార్యక్రమంపై సీఎం చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష చేశారు. సమీక్షకు కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, సిఎస్ సాయిప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తాతో పాటు ఉన్నతాధికారులు, మంత్రులు సత్యకుమార్, అచ్చెన్నాయుడు, అనితతో పాటు పలువురు పాల్గొన్నారు. సమీక్షకు హాజరైన ఏవియేషన్ శాఖ అధికారులు, ఎయిర్ పోర్టు నిర్మించిన జిఎంఆర్ సంస్థ ప్రతినిధులు భోగాపురం ఎయిర్పోర్టులో నిర్మాణ వివరాలు, వసతులు, సౌకర్యాలను వివరించారు. ఎయిర్ పోర్టు కార్యకలాపాలు ప్రారంభించడానికి అవసరమైన 8 కీలక అనుమతులు ఇప్పటికే పొందినట్లు వివరించిన అధికారులు వివరించారు.

ఉత్తరాంధ్ర ఇక అన్ స్టాపబుల్..

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భోగాపురం ఎయిర్ పోర్టు కీలకం కానుంది. సామాన్యుల జీవితాలను మార్చే విధంగా ఎయిర్ పోర్టు ఉత్తరాంధ్రలో కొత్త అవకాశాలను తీసుకువస్తుంది. ఎకనమిక్ యాక్టివిటీ ఉరుకులు పెడుతుంది. రాకపోకలు మొదలయ్యాక ఆ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు మారుతాయి. సామాన్యులు కూడా అనేక రకాలుగా లబ్ది పొందుతారు. రవాణా మాత్రమే కాకుండా టూరిజం, పారిశ్రామికపరంగా కూడా ఈ ప్రాంత అభివృద్ధికి ఈ ఎయిర్ పోర్టు ఉపయోగపడుతుంది.

# పార్లమెంట్ చర్చల్లో 'నేషన్ ఫస్ట్' భావన వినిపించాలి

అమరావతి, : పార్లమెంట్ చర్చల్లో జాతీయ దృక్పథంతో రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగా, నేషన్ ఫస్ట్ అనే భావన స్పష్టంగా ప్రతిఫలించాలని జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్టీ ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అవసరమైన అంశాలను బలంగా వినిపించాలని స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం హైదరాబాద్‌లో జనసేన పార్టీ ఎంపీలతో నిర్వహించిన సమావేశంలో పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో చర్చకు రానున్న బిల్లులు, వాటిపై పార్టీ వైఖరి, అనుసరించాల్సిన వ్యూహాలపై పవన్ కళ్యాణ్ సమగ్రంగా చర్చించారు. సమావేశాల్లో ప్రస్తావించాల్సిన అంశాలపై మార్గనిర్దేశం చేశారు. పార్లమెంటు వేదికగా రాష్ట్రానికి ప్రయోజనం కలిగించే ప్రతి అంశంపై జనసేన పార్టీ తరపున గళం వినిపించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న ప్రాజెక్టులకు మరిన్ని నిధులు కేటాయించేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించే ప్రయత్నాలు చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నిర్మాణ దశలో ఉన్న రైల్వే ప్రాజెక్టుల పురోగతి, పెండింగ్ ప్రాజెక్టులకు ఆమోదం, నిధుల కేటాయింపు, కొత్త రైల్వే లైన్ల నిర్మాణం, రైల్వే ఓవర్ బ్రిడ్జిల ఏర్పాటు, దక్షిణ కోస్తా రైల్వే జోన్ అభివృద్ధి వంటి అంశాలపై ఎంపీలతో చర్చించారు. రాష్ట్రానికి గరిష్ట ప్రయోజనాలు చేకూరేలా ప్రతి అంశంపై సమగ్ర అవగాహనతో మాట్లాడాలని ఎంపీలకు పవన్ కళ్యాణ్ సూచించారు. ఈ వర్షాకాల సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్న నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల



అమలు వంటి కీలక బిల్లులపై పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలను వివరించారు. ప్రతి అంశంలోనూ ప్రజల ఆకాంక్షలు, జాతీయ ప్రయోజనాలు, రాష్ట్ర అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణాత్మక చర్చలు జరపాలని సూచించారు. దేశ ప్రయోజనాలు, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల ఆకాంక్షల సాధనే జనసేన పార్టీ లక్ష్యమని, అదే దిశగా పార్లమెంటు సమావేశాల్లో పార్టీ ఎంపీలు చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.

## గుంటూరులో అమానవీయ ఘటన

గుంటూరు,జూలై18గుంటూరు నగరంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బరితెగించారు. సభ్య సమాజం సిగ్గుపడేలా ఓ మహిళను వివస్త్రను చేసి చితక బాదారు. ఏకంగా 10 నిమిషాల పాటు అలానే నడిరోడ్డుపై ఉంచి మూత్రం పోసేలా దాడి చేశారు. ఈ అనాగరిక ఘటన గుంటూరు నగరంలోని కృష్ణబాబు కాలనీలో బుధవారం చోటు చేసుకోగా, శుక్రవారం రాత్రి వెలుగులోకి వచ్చింది. నడిరోడ్డుపై ఓ మహిళను వివస్త్ర చేసిన అమానవీయ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మహిళను వివస్త్రను చేసి విపరీతంగా కొట్టడం కలకలం రేపింది. ఈ క్రమంలో ఆమె ఇంటి పైప్‌లైన్‌కు ఉన్న మోటారును తొలగించాలని ఆ ప్రాంత టీడీపీ నేత ఫ్లులెల వెంకట రమణ మూర్తి ఇటీవల నగర పాలక సంస్థలో ఫిర్యాదు చేశాడు. దీంతో ఆమె.. ఫ్లులెల మూర్తిని కలిసి.. సీసీ రోడ్డు నిర్మించినప్పటికీ పైప్‌లైన్‌కు మోటారు వల్ల ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పింది. ఈ సందర్భంగా దానిని తొలగించాల్సిందేనని మూర్తి హుకుం జారీ చేశాడు. దీంతో బుధవారం సాయంత్రం వారిద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. మూర్తి బెదిరించడంతో బుధవారం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి ఆమె.. నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లింది. అయితే పోలీసులు బందోబస్తుకు వెళ్తున్నామని చెప్పడంతో తిరిగి ఇంటికి వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న మూర్తి, ఆయనకు చెల్లి వరుస అయ్యే ట్రాన్స్ జెండర్ మాధవితో పాటు కుటుంబ సభ్యులు మూకుమ్మడిగా ఆమెపై దాడికి దిగారు. ఆమెను కింద పడేసి కాళ్లతో కొట్టుకుంటూ అడ్డు వచ్చిన ఆమె కుటుంబ సభ్యులపై దాడికి దిగారు. అక్కడితో వదలవికుండా నడి రోడ్డుపై ఆమెను వివస్త్రను చేసి మరి తీవ్రంగా దాడి చేశారు.

## గుంటూరు ఘటనపై చంద్రబాబు ఆగ్రహం

అమరావతి,జూలై18గుంటూరు ఘటనను సీరియస్‌గా తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. మహిళల భద్రతకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యం ఇస్తుందని స్పష్టం చేశారు. సమాజంలో ఏ ఒక్క మహిళకు అవమానం జరిగినా.. అది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. సమాజంలో ఇలాంటి వాటికి తావులేదని తెలిపారు. ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, దోషులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఈ దారుణానికి సంబంధించి ఇప్పటికే క్రిమినల్ కేసు నమోదైందని, నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. ఈ ఉదంతంలో ప్రమేయం ఉన్న సదరు పార్టీ కార్యకర్తను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నామన్నారు. రాజకీయ అండదండలు ఉన్నా సరే.. చట్టం వదిలిపెట్టదని సీఎం స్పష్టంచేశారు. తప్పు చేసిన వారి విషయంలో ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. చట్టం ఎవరికీ లొంగదు, పక్షపాతం చూపదన్నారు. రాజకీయ పలుకుబడి లేదా పార్టీతో అనుబంధం ఉందనే కారణంతో ఏ ఒక్కరికీ రక్షణ లభించదని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి మహిళకు తమ గౌరవానికి, భద్రతకు ఎల్లప్పుడూ రక్షణ ఉంటుందనే నమ్మకాన్ని కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు.

## అథ్లెట్ ప్రవల్లికకు సిఎం రేవంత్ అభినందనలు

హైదరాబాద్,జూలై18 చైనాలోని ఒర్డోస్‌లో జరిగిన తొలి ఆసియా అండర్-23 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2026లో మహిళల 4-400 మీటర్ల రిలే పోటీలో స్వర్ణ పతకం సాధించిన తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఆధ్వర్యంలోని గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థిని నరిమళ్ల ప్రవల్లికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఉన్నతాధికారులతో కలిసి ప్రవల్లిక ఎంసీఆర్‌హెచ్ఆర్డీ బోధి పెవిలియన్‌లో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అభినందించిన సిఎం క్రీడలకు తెలంగాణ కేంద్రంగా మారాలని అభినందించారు. ప్రవల్లికకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రకటన




న్యూఢిల్లీ,జూలై18 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో తెలుగు చిత్రాలు అదరగొట్టాయి. 2024 సంవత్సరానికి గానూ వివిధ కేటగిరీల్లో పలు తెలుగు చిత్రాలకు అవార్డులు దక్కాయి. ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా 'కమిటీ కుర్రోళ్ళు' ఎంపికైంది. అంతేకాదు, ఉత్తమ మేకప్ విభాగంలోనూ అవార్డు వరించింది. కొత్త నటులతో దర్శకుడు యదువంశీ రూపొందించి ఈ చిత్రానికి మెగా డాటర్ నిహారిక కొణిదెల నిర్మాతగా వ్యవహరించడం విశేషం. బాక్సాఫీస్‌తో పాటు ఓటీటీలోనూ అదరగొట్టిన ఈ మూవీ ఇప్పుడు ఏకంగా రెండు జాతీయ అవార్డులను సొంతం చేసుకుంది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో జాతీయ సమైక్యత, మతసామరస్యం, అణగారిన వర్గాల సామాజిక అభ్యున్నతికి ఉద్దేశించిన చిత్రంగా వివిధ విభాగాల్లో మెరిసింది. ఇక నాగ్ అశ్విన్ విజువల్ వండర్ 'కల్కి 2898 ఏడీ'కి రెండు కేటగిరీల్లో అవార్డులను దక్కించుకుంది. అద్భుతమైన సెట్స్, విజువల్స్‌తో అలరించినందుకు ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్ అవార్డుతో పాటు, ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రంగా జాతీయ అవార్డును సొంతం చేసుకుంది. 'ఎంత గొప్పగా ఆడావు అన్నది ముఖ్యం కాదు.. ఎప్పుడు ఆపావన్నదే ముఖ్యం, 'ఒక్క రోజులో ఒక అరగంట నాకు నచ్చినట్టు గడవలేదు. దానికి జీవితాంతం ఏడుస్తూ కూర్చోలేను కదా' వంటి సంభాషణలతో అలరించిన చిత్రం 'లక్కీ భాస్కర్'. ఇలాంటి అద్భుతమైన సంభాషణలను రాసి జీవిత సత్యాలెన్నో చెప్పిన దర్శకుడు వెంకీ అట్లూరి ఉత్తమ రచయితగా జాతీయ అవార్డు దక్కింది. మాస్‌నే కాదు, బాక్సాఫీస్‌ను ఓ ఊపు ఊపేసిన చిత్రం 'పుష్ప2'. ఇప్పుడు ఏకంగా రెండు జాతీయ అవార్డులను సొంతం చేసుకుంది. ఈ మూవీని ఆద్యంతం అలరించేలా తీర్చిదిద్దిన దర్శకుడు సుకుమార్ ఉత్తమ స్క్రీన్‌ప్లే రచయిత కేటగిరిలో అవార్డుకు ఎంపిక కాగా, ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్‌గా దీపాలి నూర్, సీతల్ శర్మలకు అవార్డు దక్కింది. చిన్న చిత్రం కాదు.. ప్రతి ఒక్కరి మనుసుల్ని హత్తుకునేంత పెద్ద చిత్రమనించింది '35- చిన్న కథ కాదు'.ఉత్తమ బాలల చిత్రంతో పాటు, ఉత్తమ బాల నటుడిగా అరుణ్‌దేవ్ పోతుల అవార్డుకు ఎంపికయ్యారు.

# రైతుల సమక్షంలోనే రీసర్వే నిర్వహించాలి

## రాష్ట్ర సర్వే, సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ డైరెక్టర్ రోణంకి కూర్మనా

ఐ ఎన్ బి టైమ్స్ నందిగామ జూలై 18:
భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించడమే లక్ష్యంగా రైతుల సమక్షంలో పూర్తి పారదర్శకంగా రీసర్వే నిర్వహించాలని రాష్ట్ర సర్వే, సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఎన్టీఆర్ జిల్లా కంచికచెర్ల మండలం కంచికచెర్ల గ్రామం, నందిగామ మండలం సోమవరం గ్రామాల్లో జరుగుతున్న రీసర్వే పనులను జిల్లా రెవెన్యూ, సర్వే అధికారులతో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతుల సమక్షంలో సర్వే జరుగుతుండటంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సర్వే, సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ మాట్లాడుతూ, గతంలో నిర్వహించిన రీసర్వేలో చోటుచేసుకున్న లోపాలు, భూ సరిహద్దుల నిర్ణయంలో జరిగిన పొరపాట్లు, జాయింట్ ఎల్పీ నంబర్ల వంటి సమస్యలు పునరావృతం కాకుండా రీసర్వే--2.0ను అమలు చేస్తున్నామని తెలిపారు. సర్వే ప్రారంభానికి ముందే సంబంధిత రైతులకు సమాచారం అందించి, వారి లేదా కుటుంబ సభ్యుల సమక్షంలోనే సర్వే నిర్వహించాలని, ఈ-కేవైసీ తప్పనిసరిగా పూర్తి చేయాలని సూచించారు. సర్వే అనంతరం డాక్యుమెంట్ల పరిశీలన ద్వారా భూ హద్దులను రైతు సమక్షంలోనే నిర్ధారించి, సరైన కొలతలతో కూడిన పట్టాదారు పాసుపుస్తకం అందే వరకు ప్రతి దశలో రైతులకు సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యా ప్తంగా రీసర్వే కార్యక్రమం వేగంగా కొనసాగుతోందని, ఫేజ్--1లో 628, ఫేజ్--2లో 748, ఫేజ్--3లో 729, ఫేజ్--4లో 1,645 గ్రామాల్లో సర్వే పూర్తవుతుండగా, ప్రస్తుతం ఫేజ్--5లో 1,343 గ్రామాల్లో సుమారు 2,800 బృందాలు అత్యాధునిక రోవర్ పరికరాలతో రీసర్వే నిర్వహిస్తున్నాయని తెలిపారు. రైతుల సమక్షంలో భూ వివరాల

, పత్రాలను సరిపోల్చడం ద్వారా భవిష్యత్తులో భూ వివాదాలకు తావులేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 2027 మార్చి నాటికి ఆంధ్రప్రదేశ్‌ను భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం, సర్వే శాఖ సమన్వయంతో కృషి చేస్తున్నట్లు డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా సర్వేయర్ వై.మెహనరావు, నందిగామ డివిజన్ సర్వే ఇన్స్పెక్టర్లు జె.బసవరావు, సాంబశివరావు, మండల సర్వేయర్ నరేంద్ర, రెవెన్యూ, సర్వే శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.





## మెజార్టీ కోసం బిజెపి అడ్డదారులు

**పార్లమెంటులో నిలదీస్తాం: పెద్దపల్లి ఎంపి వంశీకృష్ణ**



పెద్దపల్లి,జూలై18 కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అయోధ్య రామమందిర నిర్మాణంలో దాదాపు 200 కోట్ల రూపాయల స్కాం జరిగిందని ఆయన ఆరోపించారు. దేవుడి పేరుతో, రాముడి పేరుతో బీజేపీ దిగజారుడు రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. పార్లమెంట్‌లో మద్దతు కూడబెట్టుకోవడానికి, టూ-థర్డ్ మెజారిటీ సాధించడం కోసం బీజేపీ అడ్డదారులు తొక్కుతోందని.. అందులో భాగంగానే టీఎంసీ ఎంపీలను కొనుగోలు చేస్తోందని ధ్వజమెత్తారు. ఏసీబీ, సీబీఐ సంస్థలను అడ్డం పెట్టుకుని ప్రతిపక్ష నాయకులను బెదిరింపులకు గురిచేస్తోందని విమర్శించారు. సోమవారం నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాల్లో తాము గట్టిగా గళం విప్పుతామని... తెలంగాణకు రావాల్సిన నిధులు, హక్కుల సాధన కోసం పోరాటం చేస్తామని ఎంపీ వంశీకృష్ణ స్పష్టం చేశారు. ధర్మపురి, కోటిలింగాల పుణ్యక్షేత్రాలకు ఎంతో గొప్ప చరిత్ర ఉందని పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ అన్నారు. రాబోయే రోజుల్లో ఈ ఆలయాలను టెంపుల్ సిటీగా మార్చి, అద్భుతమైన టూరిస్ట్ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు తన వంతు పూర్తి కృషి చేస్తానని రైతులకు, ప్రజలకు భరోసా ఇచ్చారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో ఎంపీ గడ్డం వంశీకృష్ణ విస్తృతంగా పర్యటించారు. మండల పరిధిలో సుమారు 20 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న పలు బోర్లు, సీసీ డ్రైనేజీ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

## ఆయిల్ పామ్ కోసం ఏకమవుదాం

**- కేంద్రంపై ఒత్తిడి పెంచుదాం రండి**
**-దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయమంత్రులకు తుమ్మల లేఖ**

హైదరాబాద్,జూలై18
కేంద్రంపై ఉమ్మడిగా ఒత్తిడికి దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ మంత్రులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. ఆయిల్ పామ్ రైతుల కోసం దక్షిణాది రాష్ట్రాలు ఏకమవ్వాలని కోరారు. ప్రధాని మోదీని కలిసి ఆయిల్ పామ్ రైతుల సమస్యలు వినిపిద్దామన్నారు. ఆయిల్ పామ్‌కు కనీస హామీ ధర రూ.25 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. లేదంటే క్రూడ్ పామ్ ఆయిల్ దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పునరుద్ధరించాలన్నారు. దిగుమతి సుంకాల తగ్గింపుతో రైతులకు భారీ నష్టం వాటిల్లుతోందని మంత్రి తెలిపారు. దేశ ఆయిల్ పామ్ సాగులో 75 శాతం వాటా దక్షిణాది రాష్ట్రాలదే అని చెప్పుకొచ్చారు. రైతులకు స్థిర ఆదాయం కోసం కేంద్రం తక్షణ జోక్యం అవసరమన్నారు. వంటనూనెల స్వయం సమృద్ధి లక్ష్యానికి రైతుల రక్షణ కీలకమన్నారు. ఆయిల్ పామ్ రైతుల ప్రయోజనాల కోసం దక్షిణాది రాష్ట్రాలు కలిసిరావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.

## ఫాల్కన్ గ్రూప్ సిఎండి అమర్‌దీప్‌ను అరెస్ట్ చేసిన ఇడి

**14రోజుల రిమాండ విధించిన కోర్టు..చర్లపల్లికి తరలింపు**

హైదరాబాద్,జూలై18 ఫాల్కన్ గ్రూప్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఫాల్కన్ సీఎండీ అమర్‌దీప్ కుమార్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్ట్ చేశారు. ఢిల్లీలోని తీహార్ జైలు నుంచి హైదరాబాద్‌కు తీసుకొచ్చి అమర్‌దీప్ అరెస్ట్‌ను చూపించారు అధికారులు. అనంతరం ఫాల్కన్ సీఎండీని న్యాయస్థానంలో హాజరుపరచగా.. కోర్టు ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. దీంతో అధికారులు అమర్‌దీప్‌ను చర్లపల్లి సెంట్రల్ జైలుకు తరలించారు. ఫాల్కన్ సంస్థ.. పెట్టుబడిదారులకు 11 శాతం నుంచి 21 శాతం వరకు అధిక లాభాలు ఇస్తామని హామీ ఇచ్చి భారీగా నిధులు సమీకరించినట్లు ఈడీ గుర్తించింది. మొత్తం రూ.4,215 కోట్ల మేర పెట్టుబడులు సేకరించినట్లు వెల్లడించింది. కొత్త పెట్టుబడిదారుల నుంచి వచ్చిన డబ్బుతో పాత పెట్టుబడిదారులకు చెల్లింపులు చేసినట్లు దర్యాప్తులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గుర్తించింది. ఈ వ్యవహారంలో ఇప్పటివరకు రూ.792 కోట్లను నేర ఆదాయంగా (ఖసనీఇ॥టబ నౌ అసతిప౹) గుర్తించినట్లు తెలిపింది. ఇప్పటికే ఈ కేసులో రంగారెడ్డి జిల్లాలోని ఆస్తులతో పాటు హాకర్ 800ం విమానం సహా రూ.20.6 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ తాత్కాలికంగా జప్తు చేసింది. విచారణకు సహకరించకపోవడంతో ఖఓఒం సెక్షన్-19 కింద అమర్‌దీప్ కుమార్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. ఫాల్కన్ మనీలాండరింగ్ కేసులో నిధుల మళ్లింపు, ఇతర నిందితుల పాత్రపైనా ఈడీ దర్యాప్తు కొనసాగుతోంది.

## వాంగ్‌చుక్ తరలింపుతో దీక్షకు దిగిన దీప్కే

**● ఈ ఉద్యమం ఎట్టి పరిస్థితుల్లో ఆగిపోదని వెల్లడి**
**● 20న సంసద్ మార్చ కొనసాగుతుందని స్పష్టీకరణ**




న్యూఢిల్లీ,జూలై 18: పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్‌ను ఆసుపత్రికి తరలించడంతో ఈ ఉద్యమం ఆగిపోదని కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే వెల్లడించారు. ఇక నుంచి తాను నిరవధిక నిరాహార దీక్ష చేస్తానని ప్రకటించారు. ఈ రోజు నుంచి దీక్ష ప్రారంభిస్తున్నాను. వెనకడుగు వేయొద్దని మద్దతుదారులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతి ఒక్కరు జంతం ˉమంతర్‌కు రావాలని కోరుతు న్నాను. జులై 20న జరగాల్సిన పాదయాత్రను కొనసాగిస్తాం అని వెల్లడించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కొన్ని వారాల క్రితం కాక్రోచ్ పార్టీ తొలుత దిల్లీలో నిరసనలు ప్రారంభించింది. ఈ క్రమంలోనే వాంగ్‌చుక్ నిరాహార దీక్ష ప్రారంభించారు. జులై 20న పార్లమెంట్‌కు శాంతియుత మార్చ్ 'చలో సంసద్'ను నిర్వహించనున్నట్లు కాక్రోచ్ పార్టీ ఇప్పటికే ప్రకటించింది. ఆ రోజునే పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతం వాంగ్‌చుక్‌ను ఉంచిన సఫ్దర్‌జంగ్ ఆసుపత్రి వద్ద భారీ భద్రత ఏర్పాటు చేశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు ప్రకటన విడుదల చేశారు. నిరాహార దీక్ష కారణంగా ఆయన బలహీనపడ్డారు. డీహైడ్రేషన్‌కు గురయ్యారు. నిరంతర వైద్యపర్యవేక్షణ, చికిత్స అందిచాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. మరోవైపు ఆసుపత్రిలోకి ఫోన్ తీసుకెళ్లేందుకు అనుమతించకపోవడంతో అక్కడి సిబ్బందిపై వాంగ్‌చుక్ భార్య ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే వాంగ్‌చుక్ వైద్య పరీక్షల వివరాల కాపీ ఇవ్వకపోవడానికి కారణం ఏంటని ప్రశ్నించారు.

## గోదావరి నదిలో వేటకెళ్లి ఐదుగురు మృతిపై సీఎం చంద్రబాబు విచారం




అమరావతి, పోలవరం జిల్లా ఎటపాక మండలం గొల్లగూడెం వద్ద గోదావరి నదిలో ఐదుగురు మృతి చెందిన ఘటనపై ముఖ్య మంత్రి చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. గోదావరి నదిలో చేపల వేటకు వెల్లి ఐదుగురు గల్లంత య్యారన్న విషయంపై ముఖ్యమంత్రి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. గొమ్ము కొత్తగూడెంనకు చెందిన తుర్రం భారతి, ఊకే సుశీల, ఊకే లక్ష్మి, బాసిబోయిన బాలరాజు, ఊకే రమేష్ అనే ఐదుగురు వేటకు వెళ్లి మృత్యువాత పడినట్లు అధికారులు సీఎంకు వివరించారు. మృతుల కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని అధికారులను ఆదేశించారు.ఐదుగురు మృతి చెందిన ఘటనపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ విచారం వ్యక్తం చేశారు. దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పోలవరం జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల ను తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందించాలని అధికారులకి దిశానిర్దేశం చేశారు.

## మెడికల్ విద్యార్థినితో పాటు ప్రేమిస్తున్న యువకుడు ఆత్మహత్య

**ఒకే ఊళ్లో వేర్వేరు చోట్ల ఇద్దరు ఉరేసుకుని మృతి**

నల్లగొండ,జూలై18 జిల్లాలో వైద్య విద్యార్థిని, ఆమెను ప్రేమ పేరుతో వేధిస్తున్న యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. కట్టంగూరు మండలం మునుకుంట్ల గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సూర్యాపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ తొలి సంవత్సరం చదువుతున్న యువతి.. ప్రిపరేషన్ హాలిడేస్ నిమిత్తం స్వగ్రామమైన మునుకుంట్లకు వచ్చింది. శుక్రవారం సాయంత్రం ఇంట్లో దూలానికి ఉరివేసుకున్న స్థితిలో యువతి కనిపించింది. సాయంత్రం ఇంటికి వచ్చిన ఆమె సోదరి ఈ విషయాన్ని గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో ఘటన వెలుగులోకి వచ్చింది. అదే గ్రామానికి చెందిన చరణ్ అనే యువకుడు.. యువతిని కొంతకాలంగా ప్రేమ పేరుతో వేధిస్తున్నాడని గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇదే సమయంలో చరణ్ కూడా తమ వ్యవసాయ బావి వద్ద ఉన్న చెట్టుకు ఉరివేసుకుని మృతిచెందినట్లు గుర్తించారు. శుక్రవారం సాయంత్రం చరణ్ మరో వ్యక్తితో కలిసి యువతి ఇంటికి వెళ్లి వచ్చిన తర్వాతే ఈ రెండు ఘటనలు చోటుచేసుకోవడంతో యువతి మృతిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చరణ్ బలవంతం చేశాడా, లేదా మరేదైనా అఘాయిత్యానికి పాల్పడ్డాడా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. ఇద్దరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. యువతి తండ్రి ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో వార్డు బాయ్‌గా పనిచేస్తుండగా, తల్లి స్వగ్రామంలో కూలీగా పనిచేస్తున్నారు.

## జన్మభూమి--మన ఊరు గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య




ఐ ఎన్ బి టైమ్స్ నందిగామ జూలై 18:
హనుమంతుపాలెంలో డొంక రహదారి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలే ప్రభుత్వ లక్ష్యం.
నందిగామ పట్టణ పరిధిలోని హనుమంతుపాలెం గ్రామంలో శనివారం నిర్వహించిన "జన్మభూమి--మన ఊరు" కార్యక్రమంలో భాగంగా హనుమంతుపాలెం మెయిన్ రోడ్డు నుండి ఎన్ఎస్పీ కాలువ వరకు వెళ్లే డొంక రహదారికి ఇరువైపులా ఉన్న కంప చెట్ల తొలగింపు, మరమ్మత్తుల పనులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధికారులు, కూటమి నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.
ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ప్రజలు నిత్యం ఉపయోగించే రహదారులను సురక్షితంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన పనులను వేగంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. డొంక రహదారికి ఇరువైపులా పెరిగిన కంప చెట్ల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి వెంటనే పనులను ప్రారంభించడం జరిగిందన్నారు.



## రామ్‌చరణ్-సుకుమార్ కాంబో

ఈ ఏడాది పెద్ది సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టందుకున్న రాంచరణ్ మరోమారు సుకుమార్‌తో సినిమాకు సిద్ధం అవుతున్నారు. వీరి కాంబో రంగస్థలం బాక్సాఫీస్‌ను షేక్ చేసిందని తెలిసిందే. ఈ ఇద్దరి క్రేజీ కాంబోలో మరోసారి ఆర్‌సీ 17సందడి చేసేందుకు రెడీ అవుతోంది. మూవీ లవర్స్‌తోపాటు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న అప్‌డేట్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. తాజా టాక్ ప్రకారం ఆర్‌సీ17 మూవీ ఫైనల్ స్క్రిప్ట్ పూర్తయింది. మేకర్స్ త్వరలోనే గ్రాండ్‌గా ఈ సినిమాను షురూ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. అన్నీ అనుకున్నట్టు కుదిరితే వచ్చే సెప్టెంబర్‌లోనే సినిమా లాంచ్ కానుందట. అంతేకాదు నవంబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలు కానుందని ఇన్‌సైడ్ టాక్. రంగస్థలం తర్వాత సుకుమార్-రాంచరణ్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలపై త్వరలోనే మేకర్స్ క్లారిటీ ఇవ్వనున్నారు.




## ఇన్‌స్టాలో దుమ్మురేపిన ఫౌజీ

ఫస్ట్‌లుక్ విడుదల కాగానే 5.33 లక్షల లైక్స్ రెబల్ స్టార్ ప్రభాస్ సినిమా అంటే థియేటర్లలో మాత్రమే కాదు, సోషల్ మీడియాలోనూ అభిమానుల సందడి ఏ స్థాయిలో ఉంటుందో మరోసారి నిరూపితమైంది. తాజాగా విడుదలైన ఫౌజీ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ ఇన్‌స్టాగ్రామ్‌లో అరుదైన రికార్డును నమోదు చేసి, భారతీయ సినీ ప్రమోషన్లకు కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసింది. తాజా గణాంకాల ప్రకారం, 'ఫౌజీ' ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైన తొలి 24 గంటల్లోనే ఏకంగా 5.33 లక్షల షేర్లు సాధించింది. దీంతో ఇన్‌స్టాగ్రామ్‌లో అత్యధికంగా షేర్ చేయబడిన సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌గా ఇది కొత్త రికార్డును సృష్టించింది. అభిమానులు ఈ పోస్టర్‌ను భారీ స్థాయిలో షేర్ చేస్తూ సోషల్ మీడియాలో ఒక డిజిటల్ వేడుకలా మార్చేశారు. ఈసారి ప్రభాస్ మరో హీరో రికార్డును కాదు, తన సొంత రికార్డునే బద్దలు కొట్టారు. గతంలో 'స్పిరిట్' ఫస్ట్ లుక్ పోస్టర్ 5.19 లక్షల షేర్లతో అగ్రస్థానంలో ఉండగా, ఇప్పుడు 'ఫౌజీ' దానిని అధిగమించి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. దీంతో సోషల్ మీడియాలో ప్రభాస్ ఆధిపత్యం మరింత బలపడిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ పోస్టర్ అభిమానులను అంతగా ఆకట్టుకోవడానికి ప్రధాన కారణం అందులో కనిపించిన ప్రభాస్ లుక్. ఒక వార్ ్గ ÷ట్ లో గాయాలతో కూర్చుని ఉన్న ఆ రూపం చాలా క్రేజీగా కనిపిస్తోంది. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన ప్రతి అప్‌డేట్‌కు సోషల్ మీడియాలో అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఫస్ట్ లుక్‌తో వచ్చిన ఈ రికార్డు సినిమా చుట్టూ ఉన్న హైప్‌ను మరింత పెంచింది. ప్రభాస్ అభిమానులతో పాటు, సినీ ప్రేక్షకులు కూడా ఈ సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు.


## ఓటిటిలోకి బాలన్..ది బాయ్



'మంజుమ్మల్ బాయ్స్' చిత్రంతో మలయాళంతో పాటు తెలుగులోనూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు చిదంబరం. ఆయన దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'బాలన్ - ది బాయ్'. చందు సలీమ్ కుమార్, టొవినో థామస్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా ఇటీవల విడుదలై పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఇప్పుడీ సినిమా ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. జులై 31 నుంచి జీ5 వేదికగా స్ట్రీమింగ్ కానుంది. మలయాళంతో పాటు తెలుగు, హిందీ, తమిళ, కన్నడ భాషల్లో అందుబాటులోకి రానుంది. హత్య కేసులో జైలుకు వెళ్లిన మహిళ అక్కడ ఓ అబ్బాయికి జన్మనిస్తుంది. శిక్ష పూర్తయి బయటకు వచ్చాక తన గతం గురించి ఎవరికీ చెప్పకుండా మారుపేర్లతో అన్ని ప్రాంతాలు తిరుగుతూ ఉంటుంది. కల్లోలభరితమైన బాల్యం, ఆ తర్వాత అదృశ్యమైన తన తల్లి కోసం వెతుకుతున్న ఒక టీనేజ్ అబ్బాయి కథగా 'బాలన్ - ది బాయ్' రూపొందింది. మే నెలలో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లోనూ ఈ చిత్రాన్ని ప్రదర్శించారు. సినీ ప్రముఖులు సూర్య, నాగచైతన్య తదితరులు ఈ సినిమాపై ప్రశంసలు కురిపించారు.

## ప్రియాంకచోప్రా బర్త్‌డే

### విషెస్ చెబుతూ వారణాసి లుక్ విడుదల




మహేశ్ బాబు కథానాయకుడిగా రాజమౌళి దర్శకత్వంలో రానున్న చిత్రం 'వారణాసి'లో మహేశ్‌కు జోడీగా బాలీవుడ్ నటి ప్రియాంక కనిపించనున్న విషయం తెలిసిందే. మందాకిని పాత్రలో ఆమె సందడి చేయనున్నారు. శనివారం ఆమె పుట్టినరోజు సందర్భంగా సినిమా సెట్‌లోని ఫొటోలను విడుదల చేస్తూ రాజమౌళి పోస్ట్ పెట్టారు. 'ఆమె నవ్వితే అందం.. నవ్వకపోతే నిప్పు కణిక' అనే క్యాప్షన్ పెట్టారు. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మహేశ్ కూడా ప్రియాంకకు విషెస్ చెప్పారు. 'మా ఒకే ఒక్క మందాకినికి హ్యాపీ బర్త్‌డే..' అని పోస్ట్ పెట్టారు. ప్రియాంక 'వారణాసి' కోసం 14 నెలల నుంచి షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ఇందులో అద్భుతమైన స్లో మోషన్ జంప్స్ చేసినట్లు ఆమె చెప్పారు. ఇక ఈ చిత్రంలో రుద్ర, శ్రీరాముడిగా మహేశ్ ద్విపాత్రాభినయం చేస్తున్నారు. ప్రపంచంతో పాటు కాలాల్ని చుట్టేసే సాహసికుడి కథగా ఇది ముస్తాబవుతున్నట్లు తెలిసిందే. భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో రానున్న ఈ సినిమా వచ్చే ఏడాది ఏప్రిల్ 7న విడుదల కానుంది. ఈ ఏడాది అక్టోబర్ నాటికి చిత్రీకరణ పూర్తి చేసి ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. ప్రియాంక చోప్రా ఫొటోస్ రిలీజ్ నేపథ్యంలో సోషల్ మీడియాలో మరోసారి ఆసక్తికర ప్రచారం మొదలైంది. మహేశ్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఆగస్టు 9న వారణాసి తొలి గ్లింప్స్‌ను విడుదల చేయనున్నట్లు అభిమానులు, ఫ్యాన్ పేజీలు పెద్ద ఎత్తున పోస్టులు చేస్తూ హల్‌చల్ చేస్తున్నాయి

## మరోమారు వార్తల్లో నటి నమిత



ఒకప్పుడు టాలీవుడ్, కోలీవు డ్‌లో స్టార్ హీరోయిన్‌గా వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిం చిన నమిత ఇప్పుడు మరోసారి వార్తల్లో నిలిచారు. పెళ్లి తర్వాత సినిమాలకు దూరంగా ఉంటూ కుటుంబ జీవితంలో బిజీగా గడుపుతున్న ఆమె.. తాజాగా తన ఫిట్‌నెస్ ట్రాన్స్‌ఫర్మేషన్‌తో సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు.ఒకప్పుడు బొద్దుగా కనిపించిన నమిత.. ఇప్పుడు పూర్తిగా స్లిమ్‌గా మారి అభిమానులను ఆశ్చర్యపరుస్తున్నారు. జిమ్‌లో కఠినంగా వర్కౌట్స్ చేస్తున్న వీడియోను ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేశారు. మీ మనసు ఏదైతే నమ్ముతుందో.. మీ శరీరం దానినే అనుసరిస్తుంది అనే సందేశాన్ని కూడా ఆ వీడియోకు జత చేశారు. ఈ వీడియో వైరల్ కావడంతో అభిమానులు, నెటిజన్లు వరుసగా కామెంట్లు చేస్తున్నారు. ఇంత స్లిమ్‌గా మారారు ఏంటి?, నిజంగా ఇది నమితేనా?, స్టైలిష్ లుక్ అదిరిపోయింది అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. చాలా మంది ఆమె కొత్త లుక్‌ను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## నాని ప్యారడైజ్‌కు భారీ డిమాండ్







నాచురల్ స్టార్ నాని నటిస్తున్న తాజా చిత్రం 'ది ప్యారడైజ్' విడుదలకు ముందే ట్రేడ్ వర్గాల్లో భారీ రికార్డ్స్ సృష్టిస్తుంది. 'దసరా' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో నాని మరోసారి జతకట్టడంతో ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇప్పుడు ఆ అంచనాలకు తగ్గట్టుగానే ఈ చిత్రం థియేట్రికల్ బిజినెస్‌లో కొత్త రికార్డులు సృష్టిస్తుంది. తాజా సినీ వర్గాల సమాచారం ప్రకారం.. 'ది ప్యారడైజ్' నైజాం థియేట్రికల్ హక్కులను మైత్రీ డిస్ట్రిబ్యూటర్స్ రూ.37 కోట్లకు సొంతం చేసుకుంది. నాని కెరీర్‌లో ఇప్పటివరకు ఏ చిత్రానికీ ఈ స్థాయిలో నైజాం బిజినెస్ జరగకపోవడంతో ఇది రికార్డు డీల్‌గా నిలిచింది. సినిమా విడుదలకు ఇంకా సమయం ఉండటంతో ఇతర ప్రాంతాల నుంచి కూడా భారీ ఆఫర్లు వచ్చే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.